## శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమం




మెయిన్‌లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 30 డిసెంబరు, 2025 | పేజీలు : 08


# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం మోస్ట్ అర్జెంట్ వర్క్ ఆఫ్ ది పీపుల్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల యొక్క సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ఎంతో ఆశతో తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అందజేస్తారని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని సత్వర పరిష్కారం చూపడం అధికారుల బాధ్యతని స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలా దూర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలు వినిపిస్తున్నారని, వారి నమ్మకానికి తగ్గట్లుగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి అనేది కేవలం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే ముఖ్యమైన వేదికగా భావించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన 48 దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రజావాణికి మొత్తం 56 దరఖాస్తులు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అడ్డుగా ఉన్న స్తంభం తొలగించాలని

# కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం పరిధిలో చల్మెడ గ్రామానికి చెందిన దళితుడైన కాకి కనకయ్య కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. ఇంటి నిర్మాణం జరిగే స్థలంలో మధ్యలోనే కరెంటు స్తంభం ఉన్నందున పని నిలుపుదల జరిగింది. సంబంధిత కరెంటు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో ఈరోజు జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో స్తంభాన్ని తీయమని సంబంధిత జిల్లా పాలనాధికారి కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. కలెక్టర్ స్పందించి సంబంధిత ఎలక్ట్రిసిటీ అధికారులు పిలిచి ఈ సమస్య పరిష్కరించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, మాల మహానాడు మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, మరల హక్కుల సాధన సమితి అధ్యక్షులు బొమ్మల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టి కార్మికులకు కనీస వేతనాలు అందించాలి

**ప్రజాపక్షం / వరంగల్ :** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలు అందించాని , వారి సమస్యలు పరిష్కరింరాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కొరారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బాంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, గీసుకొండ, నెక్కొండ, ఖానాపురం ల తో పాటు నగర శివారులోని పైడిపల్లి, దేశాయిపేట, నక్కలపల్లి తదితర ప్రాంతాలలో ఉన్నటువంటి ఇటుక బట్టి బట్టీలలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలకు కూడా నోచుకోలేకపోతున్నారన్నారు. ఒక రోజులో 15 నుండి 20 గంటల వరకు పనిచేస్తారని వారికి కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదని, అలాగే వారికి రక్షణ సౌకర్యాలు కూడా కరువయ్యాయని ఇటుక బట్టీల యజమానులు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని కలెక్టర్ కు వివరించడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికుల పరిస్థితి మరింత దుర్భరంగా తయారైందన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగితే బీమా సౌకర్యాలు కూడా లేవన్నారు. మైనర్ బాల బాలికలతో పని చేయించుకుంటున్నారని, ఇటుక బట్టీలు ఉన్న ప్రాంతాల్లో తక్షణమే కార్మిక శాఖ అధికారులు పర్యటించి తగిన చర్యలు తీసుకునే విధంగా వారికి ఆదేశాలు ఇవ్వాలని, కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, జిల్లా నాయకులు మహమ్మద్ ఖాన్, నగర అధ్యక్షులు బన్న నర్సింగ్గం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ లు ఉన్నారు.



# కెయులో ఇంటర్ కాలేజ్ క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ వరంగల్ జోన్ క్రికెట్ పోటీలు ఘనంగా యూనివర్సిటీ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మైదానంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ పోటీలను యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై వెంకయ్య ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పోటీలలో క్రీడాకారులు ప్రతిభను కనబరిచి వరంగల్ జోన్ క్రికెట్ టీం కి ఎంపికలో వారి ప్రతిభను నిరూపించుకోవాలని, అలాగే వరంగల్ జోన్ నుంచి కాకతీయ యూనివర్సిటీ టీం కి సెలెక్ట్ కావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభాను రావు, యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి భాస్కర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏటివిటీ ప్రసాద్, యూనివర్సిటీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ కుమారస్వామి, ఆర్గనైజింగ్ కమిటీ మహమ్మద్ మహ్మద్ అఫ్జల్, మట్టెడ కుమార్, మహమ్మద్ మహమ్మద్ అలీ, ఎర్ర సుమన్, పీడీలు డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జి శశికాంత్ పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల్లో హెల్త్ క్యాంప్ ముగింపు

**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న ఉర్సు ఉత్సవాలలో భాగంగా రాయపర్తి పీహెచ్ సి ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం హెల్త్ క్యాంపు నిర్వహించి భక్తులకు కావలసిన వైద్యాన్ని అందించామని వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్,డా. జ్యోతి, ఉప సర్పంచ్ బొట్ల శ్యామల, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గద్దె సత్యనారాయణ, ఏఎన్ఎం రేణుక, భాగ్యలక్ష్మి , హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, వేణుగోపాల్, ఆశలు శారద, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు విజయవంతం

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఎల్లుండి అనగా 15–11–2025, శనివారం రోజున ఎల్టా తెలంగాణ ఎస్సీఈఆర్టీ మరియు భారతి ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎజుక్వెస్ట్ మరియు ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు పాఠశాల స్థాయిలో వారి వారి పాఠశాలలో నిర్వహించ బడతాయని మహబూబాబాద్ జిల్లా ఎల్టా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్ అన్నారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులలో సృజనాత్మక ప్రసంగాలు, ఆంగ్లభాష నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షలు 6,7,8 తరగతులను జూనియర్ కేటగిరీగా, 9,10 తరగతులను సీనియర్ క్యాటగరీగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని, అందువలన ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, హెడ్మాస్టర్స్, స్పెషల్ ఆఫీసర్స్, ఆంగ్ల ఉపాధ్యాయులకు సహకరించి విద్యార్థుల ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించి, ఇంగ్లీష్ ఒలంపియాడ్ ని విజయవంతం చేయాలని కోరారు.

# శిశు మందిర్ ప్రహరీ గోడ, గేటు ప్రారంభం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలకు నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ, గేటును రోటరీ క్లబ్ గవర్నర్ ఎస్వి రాంప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజల్వన చేసి అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో గవర్నర్ ఎస్.వి. రాం ప్రసాద్ మాట్లాడుతూ... ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణం భద్రతా లోపమేనని తెలిపారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా రోటరీ క్లబ్ వరంగల్ ఆశ్రయ్ ఆధ్వర్యంలో, క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి సమన్వయంతో సీఎస్ఆర్ భద్రకాళి ఫ్యూచర్స్ వారి సహకారంతో ప్రహరీ గోడ నిర్మించి గేటు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సదుపాయం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. శిశు మందిర్ వంటి విద్యాసంస్థల్లో చదువుకోవడం ద్వారా విద్యార్థులకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మంచి అలవాట్లు అలవడతాయని తెలిపారు. తద్వారా వారు సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి పేరు, ప్రఖ్యాతులు సంపాదిస్తారని పేర్కొన్నారు. ఈ విధమైన అవకాశాన్ని కల్పించినందుకు శిశు మందిర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ దొడ్డ వాణి, దొడ్డ రమేష్, ఆచార్యులు కోడూరి స్వరూప, కమలాపూర్ శిశు మందిర్ స్కూల్ అధ్యక్షుడు దోమకుంట్ల ఓం ప్రకాష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, గ్రామ పెద్దలు దొడ్డ రమేష్, గ్రామస్థులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యుకె హౌస్ ఆఫ్ లార్డ్స్‌గా ఎంపికైన ఉదయ్




**ప్రజాపక్షం/హనుమకొండ :** యూకే పార్లమెంటు హౌజ్ ఆఫ్ లార్డ్స్ (రాజ్యసభ సభ్యులు )గా ఎంపికైన ఉదయ్ నాగరాజును నగరానికి చెందిన అనేకమంది ప్రముఖులు ఘనంగా సత్కరించారు..సుబేదారి ఆఫీసర్ క్లబ్ వేడుకల మందిరంలో సోమవారం ఉదయం ప్రముఖ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర రావు,గణేశ్ సారధ్యంలో కన్నుల పండువగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయ్ మాట్లాడుతూ భారత సంతతికి చెంది తెలంగాణ వాసుడై ఉదయ్ నాగరాజు యూకె చట్ట సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ శాశ్వత సభ్యునిగా ఎంపిక కావడం మన దేశానకి గౌరవం అని, మన సంతతి వారు విదేశీ చట్ట సభల్లో ప్రాతినిధ్యం పొందడం వల్ల అంతర్జాతీయ సంబంధాల మెరుగుపర్చడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కఠోరమైన దీక్షతో పనిచేస్తే మాత్రమే అవకాశం ఏర్పడుతుందని ఆమె చెప్పారు.హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ హౌజ్ ఆఫ్ లార్డ్స్ గా ఎంపికైన ఉదయ్ నాగరాజు జీవిత సభ్యునిగా నిర్వహించే విధులపై వివరించారు. వరంగల్ పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థిగా చిన్నతనం నుండే విద్యతో పాటు రాజకీలపై మంచి ఆసక్తి ప్రదర్శించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పీవీ. మదన్ మోహన్, శివకుమార్ పిన్న, ఎఫ్ఎల్డీఏ జాతీయ అధ్యక్షుడు పి.వి.రావు,బిజెపి నేత రావు పద్మ అమరేందర్,ఐటిడిఏ మాజీ పివో చక్రధర్ రావు,రిటైర్డ్ జడ్జి కల్వల దేవి ప్రసాద్,కుడా మాజీ చేర్మన్ సుందర్ రాజ్,ఏఓయూ మాజీ ఉపకులపతి సీతారామారావు,మనోహర్ రావు,డాక్టర్ శ్రీకాంత్, పాల్గొన్నారు.

# లయన్ వెంకట సుబ్బయ్యకు బెస్ట్ క్లబ్ అవార్డు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సమాజంలో ఎన్నో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆకలితో అలమటిస్తున్న ఎందరో అభాగ్యులకు తిండి పెట్టి ఆదరించడమే కాక కరోనా సమయంలో వ సుమారు ఆరు వేల మందికి బియ్యం, కూరగాయలు పంచి వారి హృదయంలో స్థానం సంపాదించకున్న లయన్ దీటీ వెంకట సుబ్బయ్య జిల్లా స్థాయి బెస్ట్ క్లబ్ అవార్డు అందుకున్నారు.లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ ఆధ్వర్యంలో 202425 సంవత్సరానికి గాను హనుమకొండ రాయల్స్ క్లబ్ బెస్ట్ క్లబ్ గా ఎంపికవగా ఆ క్లబ్ అధ్యక్షుడు లయన్ దీటి వెంకట సుబ్బయ్యకు బెస్ట్ లయన్స్ క్లబ్ అవార్డు దక్కింది. వెంకట సుబ్బయ్య సామాజిక కార్యక్రమాలతో పాటు రియల్ ఎస్టేట్ రంగంలో కూడా తన ప్రత్యేకతను చాటుకుని, లయన్స్ క్లబ్ సేవలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ నుండి ఈ అవార్డు అందుకున్నారు.

# వెలుమలపై వ్యాఖ్యలకు సిఎం క్షమాపణ చెప్పాలి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** డిసెంబర్ 28న జరిగిన కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వెలుమలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలుమ సంక్షేమ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం వారు ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ ఒక బాధ్యతాగల పదవిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండి కొడంగల్ సభలో వ్యక్తిగత కక్షతో అహంకార పూరితముగా వెలమలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు తాము నిరసన వ్యక్తపరుస్తున్నామన్నారు. మీ జాతి మొత్తాన్ని తెచ్చుకోండి అనే పద్ధతిలో కక్షతో ఆవేశపూరితంగా వాఖ్యానించడాన్ని ఖండిస్తున్నామని, రేవంత్ రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాటుపల్లి వెంకటేశ్వర రావు,కార్యదర్శి కాకుల మర్రి ప్రవీణ్ రావు, సిద్దూర్ స్వామి రావు, పల్లెపాడు విద్యాసాగర్ రావు, లింగంపల్లి పాపారావు, తక్కల్లపల్లి అమృత రావు,గుజ్జ గోపాల్ రావు,తక్కల్లపల్లి బలరాం రావు పాల్గొన్నారు.

# గొర్రెలకు నట్టల మందుల పంపిణీ



**ప్రజాపక్షం/కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో 1050 గొర్రెలకు, 35 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్ మాట్లాడుతూ... శాఖలకు అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు ఎల్లబోయిన శ్రీనివాస్, యాదవ సంఘం ప్రెసిడెంట్ ఎల్లబోయిన రవిందర్, ఉప్పల్ పశు వైద్యాధికారి డాక్టర్ ప్లవన్, గోపాలమిత్ర చక్రపాణి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పశు వైద్యశాల ఆధ్వర్యంలో కొత్తపల్లిలో గొర్రెలకు నట్టల మందుల పంపిణీ

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండల పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు కొత్త పల్లి లో గొర్రెలకు నట్టల మందులు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ శిఖ ప్రదీప్, ముల్కనూర్ సహకార సంఘం ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య, సిపిఐ నాయకులు కొత్తపల్లి వార్డ్ మెంబర్ ఆదరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు నట్టల మందును వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రవీందర్, సుధీర్, గొర్రెల కాపరులు పాల్గొనడం జరిగినది.

# గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు సరిగా జరగాలంటే సిబ్బంది సహాయ సహకారాలతోనే జరుగుతాయని, మీరందరూ కష్టపడి పనిచేసి గ్రామంలో పరిశుద్ధ పనులు సరిగా జరిగే విధంగా కృషి చేయాలని పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ కుమారస్వామి కోరారు.ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి సన్మానించారు. మహిళా సిబ్బందికి చీరలు పెట్టి గౌరవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య, సెక్రటరీ రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,లలిత ,అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్, విజయ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పెవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులకు వారి బంధువులకు చికిత్స నిమిత్తం దాదాపుగా అయ్యే ఖర్చును తెలియజేయడమే కాకుండా రోగి స్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని,కౌన్సిలింగ్ నిర్వహించాలని, రికార్డులను సరిగా నిర్వహించాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య ఆదేశించారు. వివిధ సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలకు స్పందించిన ఆయన సోమవారం చక్రవర్తి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డిఎంహెచ్ఓ జారీ చేసిన, ఇతర సంబంధిత అనుమతి పత్రాలతో పాటుగా తారిప్ లిస్ట్, సందర్శిస్తున్న డాక్టర్ వివరాలు, ల్యాబ్ లను పరిశీలించారు. అనుమతి పత్రాలు అన్నింటిని రిసెప్షన్ లేదా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు.ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పేషంట్లతో, వారి బంధువులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎంత పే చేశారు, మీకు ఎప్పటికప్పుడు రోగి స్థితిని తెలియజేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల ఫీజు, ల్యాబ్ ఇతర పరీక్షలకు ఎంత తీసుకుంటున్నారు,వాటికి సంబంధించిన ధరల పట్టికను చూశారా..తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మానవీయ కోణంలో చికిత్స అందించాలన్నారు. అనంతరం మహి హాస్పిటల్ ను సందర్శించి అనుమతి పత్రాల తో పాటు వివిధ విభాగాలను తనిఖీ చేశారు. విజయ డయాగ్నొస్టిక్స్ కళ్యాణి హాస్పిటల్ ,లుమినిస్ హాస్పిటల్ లను తనిఖీ చేశారు. సి సెక్షన్ సాధారణ ప్రసవాలు ఎంటీపి, ఫామ్ ఎఫ్ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట స్టాటిస్టికల్ అధికారి జి ప్రసన్నకుమార్, హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి, సందీప్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు బకాయిలు చెల్లించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు బకాయిలు లేకుండా సకాలంలో చెల్లించాలని ఘనపూర్ ఆపరేషన్ డీ బి సారయ్య అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఇప్పగూడెం, వల్మిడిలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు సరఫరాలో ఎలాంటి సమస్యలున్నా సంబంధిత ఏఈల దృష్టికి తేవాలన్నారు. విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల ఏఈలు రణదీర్‌రావు, రాకేష్, లైన్ ఇన్స్‌పెక్టర్ కాలురామ్, లైన్మన్ సాయిబాబు, సురేందర్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని కోల్పోయిన టిఆర్ఎస్ నాయకుడు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకలు మంగీలాల్ తల్లి అనారోగ్యంతో మృతి చెందిగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా బారాస అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత ఆకుటుంబాన్ని పరామర్శించి భారతివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి సర్పంచ్ శిరిష నరేష్ ఉపసర్పంచ్ రమేష్ మూడు మోహన్‌నాయక్ బోడ లక్ష్మణ్‌నాయక్ పోన్నాల యుగంధర్ బిక్ష సత్యం మోహన్‌రెడ్డి పాల్గోన్నారు.

## క్యాంప్ తండా నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**కేసముద్రం/ప్రజాపక్షం:** కేసముద్రం మండలంలోని క్యాంప్ తండా గ్రామ పంచాయితి నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ధరావత్ కైక లాలు నాయక్, ఉపసర్పంచ్‌గా ధరావత్ శేఖర్ నాయక్, వార్డు సభ్యులుగా బి.సునీత, బి.అనూష, బి.లాలునాయక్, బి.సృజన్‌నాయక్, జె.అరుణ, బి.భాస్కర్ నాయక్, జె.సరితలు ప్రమాణస్వీకారం చేశారు. గ్రామ పంచాయితి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఏఈ సాయితేజ వీరిచే ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలోని వనాలకుంట తండాలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో రూ.5లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్‌ప్లాంట్‌ను గ్రామ నూతన సర్పంచ్ ధరావత్ కైక, వార్డు సభ్యులు గ్రామస్థుల సమక్షంలో ప్రారంభించారు. అలాగే నూతన గ్రామ పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి 5సం॥ల పదవీ కాలంలో రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

**ప్రజాపక్షం/జనగామ:** ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాని అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, బెన్ షా లోమ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను వారు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి 31 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, డీఆర్డీవో, కలెక్టరేట్ ఏవో, అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు





**ప్రజాపక్షం/వేలేరు :** గ్రామీణ పాఠశాల స్థాయి క్రీడల నుండి జాతీయ స్థాయి క్రీడలవరకు వెల్లి ఎంతో మందిఉన్నత శిఖరాలను అధిరోహించారని అలాంటివారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి మన మల్లికుదుర్ల ప్రభుత్వ జిల్లాప్రజాపరిషత్ పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని గ్రామసర్పంచ్ జక్కుల మౌనికసంపత్ యాదవ్ అన్నారు.సోమవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె జయసాగర్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు.తొమ్మిదవ తరగతి విద్యార్థులు స్రవంతి,సరళ,ప్రవీణ్ నవంబర్ రెండున ఉమ్మడి జిల్లా ఆద్వర్యంలో పైడిపల్లి క్రీడా మైదానంలో ఎస్‌జిఎఫ్ఐ అండర్ 14 బాలబాలికల హ్యాండ్ బాల్ క్రీడలలో ప్రతిభ కనబరిచి ఈనెల 27 నుండి 29 మహబూబ్‌నగర్ జరిగే పోటీలలకు ఎపికైనందున,ఈనెల 24,25,27,28 తేదీలలో మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో జరిగిన సాఫ్ట్ బాల్ క్రీడలలో శాలిని,రోహిత్,స్రవంతి పాల్గొని తృతీయ స్థానంలో నిలిచిన సంధర్భంగా వారిని అభినందించారు.కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయసాగర్,పాఠశాల చైర్మన్ సత్య,ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి ఉపాధ్యాయులు తదితరులు విధ్యార్థులను అభినందించారు.

## నట్టల నివారణ మందులతోనే జీవాలకు ఆరోగ్యం



**ప్రజాపక్షం/వేలేరు :** నట్టల కారణంగా గొర్రెలకు,మేకలకు ఎదురయ్యే నష్టాన్ని అరికట్టవచ్చునని వేలేరు సర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.సోమవారం వేలేరు మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో పశువైద్యాధికారి డా,నోముల రణధీర్ రెడ్డి ఆద్వర్యంలో మేకలకు, గొర్రెలకు ప్రభుత్వం ఉచితగా మందుపంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై పశువులకు నట్టల నిరవారణ మందు పంపిణీని చేసి మాట్లాడారు. నట్టల నివారణ చర్యలతో జీవాలు ఆరోగ్యంగా ఉండడమేకాక పెరుగుదల ఆశించిన స్థాయిలో ఉటుందని తెలిపారు. ఈమేరకూ పశువుల పెంపకం దారులు రాష్ట్రప్రభుత్వం సరఫరా చేస్తున్న మందును సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి, డా,రణధీర్‌రెడ్డి, రాజయ్య, కొమురయ్య, చంద్రమౌళి, తిరుపతిరెడ్డి, ఆగయ్య, సూత్రపు సాంబరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కృషిచేస్తా. సర్పంచ్ బిల్ల యాదగిరి వేలేరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెల్లి నిర్మాణ పనులు చేయిస్తానని అన్నారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, ఉపాధ్యాయులు గ్రామపంచాయితీ కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసంధర్భగా సర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల అభివవృద్ధికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేసిందని అందులో బాగంగానే పాఠశాల అభివృద్ధికి ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి సహాయసహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడెపు ఓవర్సీస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఆడేపు ఓవర్సీస్ సంస్థ రూపొందించిన 2026 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ప్రముఖులు ఆవిష్కరించారు. వరంగల్ చౌరస్తాలోని కె కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు పాల్గొన్నారు.క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడిన ప్రముఖ అతిథులు యువత విదేశాల్లో ఉన్నత విద్య తద్వారా దేశ ప్రతిష్టను పెంచే విధంగా ఈ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు సరైన మార్గదర్శనం, పారదర్శక సేవలే ఈ సంస్థ విశ్వసనీయతకు నిదర్శనమని చెప్పారు.సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వీసా ప్రాసెస్, కౌన్సిలింగ్, యూనివర్సిటీ ఎంపిక వంటి విషయాల్లో నాణ్యమైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ వార్షిక కార్యకలాపాల పై వివరాలను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఐఏఎస్ పరికిపండ్ల నరహరి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, బిజెపి స్పోక్స్ పర్సన్ ఆడపు వెంకటేష్ బేతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల సూచనలు పాటించాలి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నూతన సంవత్ర వేడుకల్లో ప్రజలు పోలీసుల వారి సూచనలు పాటించాలని కాకతీయ యూనివర్సిటీ సీఐ సుంకరి రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సుంకరి రవికుమార్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలో సాయంత్రం 6 గంటల నుంచి వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఫాంహౌస్, క్లబ్‌లు, గేటెడ్ కమ్యూనిటీల్లో అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించరాదన్నారు. ప్రజలను భయాందోళనకు గురిచేసేలా క్రాకర్స్, అత్యధిక మోతాదులో సౌండ్‌తో డీజే ఏర్పాటు చేయరాదు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే యజమానిపై కేసులు నమోదుచేస్తామన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదు, పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లతో వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తామన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదన్నారు. రోడ్లపై కేక్ కటింగ్ లాంటి చేయొద్దన్నారు. ఇంట్లో ఉండి కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకలు నిర్వహించుకోవడం మంచిదని, ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు.

## గోపాల్‌పూర్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** గోపాల్‌పూర్ క్రాస్ రోడ్ నుంచి గోపాలపురం వెళ్లే మార్గంలో ట్రాఫిక్ అడ్డంకులను తొలగించేందుకు హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు, అక్రమ షెడ్డులను సిబ్బంది తొలగించారు.

ఈ మార్గంలో వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని గుర్తించిన పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ఎన్నికైన సర్పంచులను భువనగరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అభినందించారని పేర్కోన్నారు. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బండనాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు, బచ్చన్నపేట సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** నట్టల నివారణ మందుతో మూగజీవుల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్‌గౌడ్ అన్నారు. మండలంలోని కోలుకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల నట్టల మందులను పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరునెలలకు ఒకసారి నట్టల మందులను అందజేయడం జరుగుతుందని వీటి వల్ల గొర్రెలు, మేకలు వంటి జీవరాశులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేశ్వర్లు, స్వప్న, యాదవ సంఘం సొసైటీ అధ్యక్షులు నాయిని యాదగిరి, ఉపాధ్యక్షులు వాసర్ల మల్లయ్య, వార్డు మెంబర్లు, నాయకులు పాము మోహన్, యాకస్వామి, ఖాసిం, బాబు, నరేష్, పరుశురాములు, కుమారస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ బహుకరణ

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని పోతారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో తాగునీటి సమస్యను గుర్తించి బొమ్మన కృష్ణమూర్తి (మాజీ సర్పంచ్)జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు బొమ్మన శ్రీనివాస్ రూ.13వేల విలువ గల వాటర్ ఫిల్టర్‌ను అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుంకు అంజయ్య, పోతారం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి బాలయ్య, ఉపసర్పంచ్ బెజ్జం భవాని రవి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పడమటికేశవాపూర్ గ్రామంలో శాలివాహన, పద్మశాలి, యాదవ కాలనీల నీటి సమస్యకు పరిష్కారం లభించింది. సుమారు 75 గృహాలకు నీఇ సరఫరా సరిగ్గా అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇటీవలే వేయించిన కొత్త బోరు బావికి సోమవారం మోటారును బిగించి నీటి సరఫరాను పునరుద్ధాటించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేందర్, వార్డు సభ్యులు బాలమణి, మంజుల, రాజుతోపాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు. నీటి కష్టాలు తీరడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్టేషన్‌లో వార్షిక తనిఖీ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని పోలీస్టేషన్‌లో సోమవారం డిఎస్పీ సూర్యనారాయణ వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసారు. నేర నియంత్రణలో విచారణకు సంబందించి సిబ్బందికి సూచనలు చేసారు.నేరస్థులకు శిక్షలు పడేలా విచారణ చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్,రెండవ ఎస్సై సాయి శశాంక్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు హక్కుల కోసం ఉద్యమించాలి




**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మహిళలు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి పిలుపునిచ్చారు సోమవారం ఐద్వా జిల్లా మహాసభ పసర కార్యాలయంలో కందుల రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా అరుణ జ్యోతి హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళలు సామాజిక ఆర్థిక వివక్షతకు గురవుతున్నారని ఆమె అన్నారు మహిళలపై లైంగిక వేధింపులు దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయవలసిన అధికార యంత్రాంగం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు పురుషుడితో పాటు మహిళలకు పనిలో సమానం వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు మహిళ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని ఉద్యమాల ద్వారనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె పిలుపునిచ్చారు అనంతరం మహిళా సంఘం ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు ఐద్వా ములుగు జిల్లా నూతన కమిటీ ఎంపిక జిల్లా అధ్యక్షరాలుగా గొంది దేవేంద్ర ఐద్వా ములుగు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలుగా గొంది దేవేంద్ర కార్యదర్శిగా కురుసం నాగలక్ష్మి సహాయ కార్యదర్శిగా కందుల రాజేశ్వరి శ్రీరామోజు సువర్న ఉపాధ్యక్షులుగా సుహాసిని బయ్యల సౌమ్య మంచాల కవిత జిల్లా కమిటీ సభ్యులుగా యశోద నాగమణి రచిత రజిత జ్యోతి దేవి శ్రావ్య వరలక్ష్మి సమ్మక్క రాజేశ్వరి సరిత తదితరులతో ఎన్నుకోవడం జరిగింది.

## అక్రమంగా తరలిస్తున్న వెదురు బొంగులను ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలంలో మేడారం లో ఆదివారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ఊరట్టం అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చెపట్టి అక్రమంగా వెదురు బొంగులను తరలిస్తున్న ఎలుబాక గ్రామనికి చెందిన ట్రాక్టర్ ను ఫారెస్టు అధికారులు పట్టుకున్నారు మేడారం ఊరట్టం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది ట్రాక్టర్ ను పస్రా రెంజ్ ఆఫీస్‌కు తరలించారు ఆటవీ సంపదకు నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ ను సిజ్ చేసి కేసు నమోదు చేసామని తెలిపారు.

## నట్టల నివారణ మందుతో జీవాలకు ఆరోగ్యం

**ప్రజాపక్షం/తొర్రూరు :** నట్టల నివారణ మందుతో జీవాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పెరుగుదల ఉంటుందని మండలంలోని అమ్మాపురం గ్రామ సర్పంచ్ ముద్దం సునీతా వీరారెడ్డి అన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం మేకలు, గొర్రెలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందును గ్రామంలో సోమవారం 500గొర్రెలు, మేకలకు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడుతాయని చెప్పారు. ఉచిత నట్టల మందును జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, బీరయ్య, పశువైద్య సిబ్బంది ఎల్లయ్య, వీఏ విజయ్ భాస్కర్, రాంప్రసాద్, ఎల్ఎస్ఏ, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలు: మంత్రి

**ప్రజాపక్షం/జనగామ:** రాష్ట్ర రైతులకు రబీ సీజన్ కోసం అవసరమైనంత యూరియా నిల్వ రాష్ట్ర ప్రభుత్వం వద్ద పూర్తిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఫెర్టిలైజర్ యూరియా యాప్, యూరియా పంపిణీలపై చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రబీకి కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10.40లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కెటాయించా అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు రావాల్సిన 5.60లక్షల మెట్రిక్ టన్నులకు గాను 5.70లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నాయన్నారు. వ్యవసాయశాఖ ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యూరియా యాప్‌ను ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, జనగామ, నల్గొండ, పెద్దపల్లి జిల్లాలలో డిసెంబర్ 20 నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఐదు జిల్లాలలో 82059 మంది రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసి 201789 యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. యాప్ ప్రారంభించిన కేవలం 9 రోజులలోనే ఈ జిల్లాల్లో రోజుకు 22వేలకు పైగా బస్తాలు పంపిణి అయ్యాయన్నారు. యూరియా పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తిని వెంటనే పరిష్కరించాలని, పర్యవేక్షణలో ఎటువంటి అలసత్వం ఉండకూడదన్నారు. ఈ వీసీలో కలెక్టరేట్ నుండి అదనపు వీసీలు పింకేష్ కుమార్, బెన్ షా లోమ్, జిల్లా వ్యవసాయాధికారి అంబికా సోని, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి



**ప్రజాపక్షం/జనగామ :** పీఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ డిమాండ్ చేవారు. రెండు రోజుల పాటు జనగామలో జరుగుతున్న విద్యా సదస్సు సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చావ రవి, వెంకట్‌లు మాట్లాడారు. పీఆర్‌సి 1 జులై 2023 నుండి వెంటనే అమలు చేయాలన్నారు. పిఆర్‌సి సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తన మేనిఫ్టోస్లోలో పెట్టిన విధంగా ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న బిల్లులకు క్లియర్ చేయాలన్నారు. పాఠశాల విధ్యాశాఖలో కొనసాగుతున ట్రైనింగ్‌లు, ఇతర కార్యక్రమాల పేరుతో విద్యా భోదనలకు ఆటంకంగా ఉన్న విధానాలపై సమీక్షించాలన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణల పేరిట పాఠశాలలో ఎన్జీవోల జోక్యం సరియైంది కాదన్నారు. కెజిబివి, మోడల్ స్కూల్ గురుకులాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు విద్యాసదస్సు జరగగా జిల్లా కమిటిని రాష్ట్ర కమిటి అభినందించింది. కేంద్ర, రాష్ట్ర పరిధిలో పరిష్కరించాల్సిన 25 అంశాలపై తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె జంగయ్య, చావ దుర్గా భవాని, కోశాధికారి టి లక్ష్మారెడ్డి, కె సోమశేఖర్, ఎం రాజశేఖర్‌రెడ్డి, డి సత్యానంద్, జి నాగమణి కె రంజిత్‌కుమార్, ఎస్ మల్లారెడ్డి, జి శ్రీధర్, అడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య, జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి చంద్రశేఖర్‌రావు, మదూరి వెంకటేష్, జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాసరావు, కృష్ణ, మంగు జయప్రకాష్, హేమలత, యాదవరెడ్డి, కనకయ్య, సుధీర్‌రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి




**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని మంగపేట మండల కేంద్రంలో 19వ మహాసభ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ టీఎల్ రవి లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల గాక విద్యార్థులు రోడ్ల మీద పడే పరిస్థితి కనబడుతుంది. పూర్తిస్థాయిలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, అదే విధంగా మంగపేట జూనియర్ డిగ్రీ కళాశాల ప్రారంభ సమయాలు ఉదయం 7 గంటలకు బ్రాహ్మణపల్లి రాజుపేట నరసింహసాగర్ తిమ్మంపేట కళాశాలల సమయంలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ప్రవేట్ వాహనాలకు చార్జీలు పెట్టుకొని రావాలంటే రాలేని పరిస్థితి కనపడుతుంది. ఒక కుటుంబంలో ముగ్గురు విద్యార్థులు ఉంటే సుమారు రోజుకు 300 రూపాయలు అవుతుంది. నెలకు 9000 రూపాయలు అవుతుంది. అంతా పేద వ్యవసాయ కూలి పని కుటుంబంలో నుంచి చదువుకునే విద్యార్థులు ప్రభుత్వం కళాశాల సమయంలో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువులు మార్గమధ్యలో ఆగిపోతున్నాయని, కళాశాల సమయంలో ఉదయం బస్సు సౌకర్యం కల్పించాలని వారన్నారు. అదే విధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు విడుదల చేసి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా దిలీప్ రాజు, కార్యదర్శిగా చెట్టుపల్లి చందు, ఉపాధ్యక్షులు గణేష్, సాహిత్, సహాయ కార్యదర్శులు రాజు, దుర్గ భవాని, మండల కమిటీ సభ్యులు నుషరథ్, చందన, సభ నాశ్రీన్ పదిమంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## భూపాలపల్లి జిల్లా పరిధిలో చైనా మాంజా నిషేధం



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చైనా మంజాపై నిషేధం విధించిన నేపథ్యంలో, నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, చైనా మంజా విక్రయించే దుకాణాలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించడంతో పాటు, సాధారణ ప్రజలు, వాహనదారులు, పక్షులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం గాయపడిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ కారణాల వల్లనే చైనా మంజాపై నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ వివరించారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా చైనా మంజా విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బొల్లం అజయ్

**ప్రజాపక్షం/జనగామ :** రఘునాథపల్లి మాజీ జడ్పిటిసి బొల్లం అజయ్ సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేశారు. గతంలో బిఆర్ఎస్ నుండి గెలుపొందిన బొల్లం అజయ్ ఆ తరువాత కడియం శ్రీహరితో కలిసి కాంగ్రెస్‌లో చేశారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన వదినకు కాంగ్రెస్ టిక్కెట్టు ఇవ్వాలని కోరగా ఇవ్వలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడంతో గెలుపొందింది. సోమవారం అనూహ్యంగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య రఘునాథపల్లిలోని అజయ్ ఇంటికి వెళ్లి కలిశారు.ఈ కార్యక్రమంలో వెల్ది ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దండిగ మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## సంపూర్ణ గ్రామాభివృద్ధికి అంకితభావంతో కృషి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సంపూర్ణ గ్రామాభివృద్ధి కొరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య సహకారంతో నూతనంగా ఎన్నికైన పంచాయితీ పాలకవర్గం అంకితభావంతో కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మండలంలోని కుర్చపల్లి గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం పంచాయితి కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాంబాబుతో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి రాంజ్యోతి, వార్డు సభ్యులు లలిత, జలంధర్‌రెడ్డి, సరిత, రాజు, రజిత, నరేష్, మమత, జ్యోతి, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సమాజ సేవ విలవలను పెంపొందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** విద్యార్థుల్లో సమాజ సేవ పెంపొందించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు చేస్తున్నామని గుడ్ మార్నింగ్ పాఠశాల చైర్మెన్ ఎంఎం శశి అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ హీనా బానో అక్బర్ ఖాన్,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్,వార్డు సభ్యుడు గడ్డం వెంకట స్వామిలను పాఠశాలకు ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.స్థానికంగా అభివృద్ధి,సేవను అంకిత భావంతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠవాల కరస్పండెంట్ ఆని,ప్రిన్సిపల్ కన్నప్ప పాల్గొన్నారు.

## గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కి సన్మానం

**ప్రజాపక్షం/గణపురం:** గ్రీన్ రే సోలార్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్, గణపురం వాస్తవ్యుడు పత్యం శివకుమార్ సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి శ్రీనివాస్ రాధిక గార్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారితో గ్రీన్ రే సోలార్ యూనిట్ల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోలార్ ద్వారా విద్యుత్తు వినియోగం వ్యవసాయం, గృహ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కేంద్రం లోనే గ్రీన్ రే సోలార్ ఎనర్జీ కార్యాలయం అందుబాటులో ఉందని, సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే ఔత్సాహకులు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యుడు కట్ట మురళి పాల్గొన్నారు.

## ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దంపతులు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ ను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసి కట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు తన వంతు సహకరిస్తానని అన్నారు.

# పేదలకు వైద్య సేవలతో పాటు ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ

### సిద్దిపేటలో మాట ఆధ్వర్యంలో నిర్వహిచిన వైద్య శిబిరం విజయవంతం- కన్వీనర్ గుడాల శ్రీధర్




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మన అమెరికా తెలుగు అసోసియేషన్ (మాట)ఆధ్వర్యంలో 34వ వార్డులోని మమ్మయమ్మ ఆలయంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైందని మాట కన్వీనర్, మాట అధ్యక్షులు గుడాల శ్రీధర్, రమణ కిరణ్ వెల్లడించారు. స్థానిక మమ్మయమ్మ ఆలయంలో యశోద ఆసుపత్రి, ఎల్వీ ప్రసాద్ వైద్యులు రోగులకు ఉచితంగ పరిక్షించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట అధ్యక్షులు రమణ కిశోర్, కోశాధికారి గుడాల శ్రీధర్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించచేందుకు తమ సంస్థ పక్షాన కృషిచేస్తున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేయటంలో ఏంతో సంతృప్తి నిస్తుందన్నారు. తమ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో కొన్ని ఆసుపత్రిల్లో ఈకార్డు ద్వారా సుమారుగా 50 శాతం సబ్సిడితో వైద్య సేవలు వినియోగించుకోవచ్చునని తెలిపారు. తమ అసోసియేషన్ పక్షాన జనవరి 1న రాజ్‌భవన్‌లో అంధులకు డిజటల్ స్టిక్స్‌ను గవర్నర్ చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు. జనవరి 5న వరంగల్‌లో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చెస్‌బోర్డులు పంపిణి, శిక్షకులకు శిక్షణ ఇవ్వననున్నట్లు తెలిపారు. 9న రవీంద్రభారతీలో జరిగే కార్యక్రమంలో తెలంగాణకు చెందిన నల్గురు మంత్రులు, గవర్నర్ పాల్గొంటారన్నారు. అక్కడ ఉపాధి అవకాశాలు. మన దేశ కళలపై కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మన గ్రామం,మన ప్రాంత అభివృద్ధి తమ లక్ష్యమన్నారు. అమెరికాలో ప్రతి నెలకు ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ఉచిత పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో ఇది రెండవసారి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. టాస్క్ వారితో కలసి కంప్యూటర్ శిక్షణ. నైపుణ్యాలపై యువతకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా 34వ వార్డు కౌన్సిలర్ గుడాల సంధ్యశ్రీకాంత్ మాట్లాడుతూ తమ వార్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం పై సంతోషం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు వైద్యశిబిరంతో పాటు ఉచితంగా ఆరోగ్య కార్డులు అందించటం వారికి ఏంతో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. హెల్త్ కార్డులు పంపిణిపై నిర్వాహకులకు మాటకు ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో మాట ఇండియా కోఆర్టీనేటర్ డాక్టర్ విజయ భాస్కర్. సభ్యులు జనార్ధన్. వార్డు నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవులకు నట్టల మందు పంపిణీ



**ప్రజాపక్ష/బెజ్జంకి:**మూగ జీవాలకు (గొర్రెలు,మేకలు) వేసే ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పెంపకదారులు సద్వినియోగం చేకోవాలని పశు వైద్యాధికారి దినేష్ రెడ్డి తెలిపిరు.సోమవారం మండల పరిధిలోని గూడెం గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్‌లో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాలాల పర్శరాములు,వార్డు సభ్యులు,పెంపకదారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతలు ఆరెస్టు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరేస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సోమవారం సాయత్రం జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇంచార్జీ ఎస్ఐ దామోదర్ పోలీస్ సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు జగదేవ్‌పూర్ గ్రామ శివారులోని కెనాల్ వద్ద వాహనాల తిఖీ చేస్తున్న క్రమంలో కొండపోచమ్మ వైపు నుండి వస్తున్న మోటార్ సైకిల్ ను అడ్డుకోని తనిఖీ చేయగా నిందుతుల వద్దగంజాయి పట్టుబడినట్లు తెలిపారు. 47 గ్రాముల నిషేదిత గంజాయి సీజ్ చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నింధితుల నుండి 47 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నింధితులపై కేసు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**మనుషుల మధ్య అసమానతలను స్థిరపర్చఫమే ఆర్ ఎస్ ఎస్ బీజేపీ విధానమని మనుస్మృతినీ మనువాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి కారల్ మర్క్స్ నగర్ లోని శ్రామిక భవన్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆశయాలు నేటి తరం కర్తవ్యాలు అనే అంశం పై సెమినార్ నిర్వహించారు సంఘం జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ, మనుస్మృతి బావజాలాన్ని మట్టుపెట్టకపోతే మరో వెయ్యి ఏళ్లయిన దేశ ప్రజల మధ్య ఐక్యత అసాధ్యమని చెప్పారు. ఆర్ఎస్ఎస్ బీజేపీ విధానాలవల్ల అసమానతలు స్థిరపరచబడతాయని చెప్పారు. తల్లి గర్భం నుండి మనుషులు జన్మిస్తారని కానీ మనుస్మృతి ధానిని అంగీకరించదని చెప్పారు. అసమానతలను స్థిరపరచడానికి చాతుర్వర్ణ వ్యవస్థను సమాజంపై రుద్దిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనీ కుల వ్యవస్థను దోపిడీ సాధనంగా పేదల ఐక్యతకు ఆటంకంగా కొనసాగిస్తుందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైనది మనుఅధర్మశాస్త్రమని చెప్పారు. మనుషుల మధ్య సాభారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్దాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్దాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద సంపత్ మాట్లాడుతూ, రాజీవ్ యువశక్తి పేరిట దరఖాస్తులు చేస్తున్న అర్హులైన లబ్ధిదారులందరికీ తక్షణమే రుణాలు అందించాలని డిమాండ్ చేశారు.శ్రీధర్ జిల్లా నాయకులు పొట్టయ్య చందు, సంతోష్ కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గుడ్ మార్నింగ్ విద్యార్థులు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద్రం లోని గుడ్ మార్నింగ్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పోటీలలో పాల్గొన్నట్లు పాఠశాల చైర్మెన్ ఎంఎం శశి సోమవారం ప్రకటనలో తెలిపారు. గురడ్ మార్నింగ్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు గగన సింధు, మనూష, సేవిత, వల్లభ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ఉన్నత ప్రతిభ కనబర్చి సీనియర్ మోడ్రన్ కబడ్డీ పోటీలకు ఎంపికై ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల చైర్మెన్ ఎంఎం శశి,కరస్పాండెంట్ ఆని,ప్రిన్సిపల్ కన్నప్ప అభినందనలు తెలిపారు.

## జాబ్ కార్డు ఉన్న వారు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ బైర మానస సంతోష్



**ప్రజాపక్షం/బెజ్జంకి:**జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బైర మానస సంతోష్ తెలిపారు.మండల పరిధిలోని దాచారం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ 202425కు చెందిన 14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా గ్రామంలో డిఆర్‌పి సంధ్య ఉపాధి హామీ నిధలు ఆడిట్ నిర్వహించారు.ఈ సంధర్భంగా సోమవారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో డిఆర్‌పి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ఖర్చు వివరాలను గ్రామస్తులకు తెలిపారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను పాలక వర్గ సభ్యులతో కలిసి ప్రణాళి పద్ధతిలో అభివృద్ధి చేపడతామని అన్నారు.అదే విధంగా ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి నూతన జాబ్ కార్డు వచ్చే విధంగా తోడ్పడతానని పేర్కొన్నారు.జాబ్ కార్డు ఉన్న వారు ఉపాధి హామీ పనిని వినియోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్ నర్సు,వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శి సురేష్,అంగన్వాడీ టీచర్లు,మహిళా సంఘ అధ్యక్షులు,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మాదిగ జాతి దినోత్సవం

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో పోదుమూరు రెవెన్యూ గ్రామంలో సోమవారం రోజున ప్రపంచ మాదిగల దినోత్సవం ఘనంగా జరుపున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ, భారత దేశంలో అత్యధిక జనాభా 22కోట్ల మంది కలిగిన ఏకైక జాతి మాదిగ జాతి మాదిగలు అందరం ఐక్యతతో కలసి ఉండాలి. ఏబిసిడి రిజర్వేషన్ మాదిగలకు అమలు చేయించిన పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ మూడు తరాలుగా పోరాటం చేయడం వలనే ఏబీసీడీ రిజర్వేషన్ అమలైనది ఎమ్మార్పియస్ పోరాట ఉద్యమంతోనే మాదిగలకు న్యాయం జరిగింది. కానీ కొంత మంది మాదిగలకు అన్యాయం జరుగుతుంది కుల సర్టిఫికెట్ లో రిజర్వేషన్ ప్రకారం మాదిగ బి కేటగిరి రావడం లేదు కుల సర్టిఫికెట్లు బి అని రావాలి అలా వచ్చినపుడు మా మాదిగ జాతి యువతి యువతకు రిజర్వేషన్ పరంగా ఉద్యోగ పరంగా వివిధ ఉద్యోగాలకు కానీ మాదిగలు అభివృద్ధి చెడుతాం వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ మండల తహసీల్దార్ ఎస్సి కుల సర్టిఫికెట్లో మాదిగ బి అని ముద్రించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏంపెల్లి లాలయ్య మాదిగ, ఏంపెల్లి చందర్ రావు మాదిగ, లంజపెల్లి ముత్యాలు మాదిగ, లంజపెల్లి చిన్న శ్రీను మాదిగ, నర్సింహారావు మాదిగ, శ్యాములు మాదిగ, తరుణ్ మాదిగ, సిద్దు మాదిగ, లంజపెల్లి మదనమ్మ మాదిగ, కిసరి సుమంత్ మాదిగ పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండలకేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ హాసీనా బానో అక్బర్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు ఒదిరమ్మ చీరలు పంపిణీ చేసారు. సందర్భంగా సర్పంచ్ హాసీనా మానో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.అనంతరం ఐకేపి ఎపిఎం మాట్లాడుతూ మండలానికి 10967 చీరలు రాగా అందులో 7460 మహిళా సంఘాల సభ్యులకు,1240 మహిళా సంఘాలలో లేని వారికి పంపిణీ చేసామని,1600 చీరలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యుడు అస్రార్ ఖురేషి,ఐకేపి సిసి,విఓఏ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన రామాలయం



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా రేపు మంగళవారం ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి సర్వదేవతామూర్తులు రేపు ఆలయంలో ఉత్తర ద్వాముకంగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. కావున భక్తులు ఈ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారముకంగా స్వామి వారిలను దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, బటిక స్వామి, బూర రాజగోపాల్, మాదాసు అర్జున్, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి, మాదాసు మొగిలి, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్ తదితర భ క్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకి పేరు మాత్రమే మారింది

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**ఉపాధి హామీ ప థకానికి పేరు మాత్రమే మారిందని పథకంలో ఎలాంటి మార్పులేదని బిజేపి మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ సోమవారం ప్రకటన లో పేర్కొన్నారు. ఉపాధి హామీ పేరు మార్పుపై రాధ్ధాంతం సరికాదని ఉపాధి హామీ పథకంపనిధినాలను 100 రోజుల నుండా 125 రోజులకు పెంచి,రోజు కూలీ 300 రూపాలయకు పెంచింది బిజేపి ప్రభుత్వమని తెలిపారు. ఉపాది హామీ పథకం పేరుతో కాంగ్రేస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బిజేపి పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని,రానున్న రోజుల్లో తెలంగానాలో బిజేపీ ప్రభుత్వం వస్తుందని తెలిపారు.

# శాంతి భద్రతలకే కాదు పేదల సంక్షేమానికి సైతం పాటుపడతాం

ప్రజాపక్షంజ/గూడూరు/కొత్తగూడ: పోలీసులు అంటే శాంతి భద్రతల పరిరక్షణ కాదని ప్రజల సంక్షేమానికి కూడా అంకితమై పని చేస్తామని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఎస్సై రాజు కుమార్ తెలిపారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గూడెం గుడి తండా అక్కీ పురం గ్రామ ప్రజలకు డిఎస్పి తిరుపతిరావు సిఐ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో రాబిన్ పుడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిత్యవసర వస్తువులు దుప్పట్లు పంపిణి కార్యక్రమం జరిగింది.అయితే చలికాలంలో పేదలు లాంటి ఇబ్బందులు ఎదుర్కోనకుండా ఉండాలలి ఉద్దేశంతో ఈ సేవకార్యక్రమాన్ని పోలీసులు చేపట్టగా ఈకార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తగూడ ఎస్సై రాజుకుమార్ మాట్లాడుతూ సమాజంలోని బలహీనవర్గాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని అన్నారు. పోలీసులు ప్రజలకు శిక్షించే శక్తి మాత్రమే కాదు రక్షించే చేతులని ఆదుకునే మనుషులని మరోసారి నిరూపించామని ఆయన అన్నారు. ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ సమాజానికి భద్రతతో పాటు భరోసాను కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన ధ్యేయమని అన్నారు. రాబిన్‌పుడ్ సంస్థ సభ్యులు సహకారంతో గ్రామాల్లోని పేద కుటుంబాలను గుర్తించి దుప్పట్లు పంపిణి చేయడం సంతోషంగా ఉందని అన్నారు.పోలీసులు సేవ భావానికి గ్రామ ప్రజలకు హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పోలిస్ సిబ్బంది రాబిన్‌సోట్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినాధులు పాల్గొన్నారు.

## తిరుకుటుంబ చర్చి పండుగకు హాజరైన మాజీ మంత్రి



ప్రజాపక్షం/దేవరుప్పుల : క్రిస్మస్ పండుగ తర్వాత మండలంలోని కడవెండి గారమంలో చర్చి వారి ఆనవాయితీ ప్రకారం జరిగే క్రైస్తవ తిరుకుటుంబ గుడి పండుగ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, నాయకులు మల్లేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు దయాకర్‌గౌడ్, రవి, నాయకులు నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత్వం చాటుకున్న సెక్రటేరియల్ స్టాఫ్

ప్రజాపక్షం/భూపాలపల్లి:భూపాలపల్లి ఏరియా లోని సింగరేణి పర్సనల్ విభాగంలో అసిస్టెంట్ సూపరింటెంట్‌గా పనిచేసిన దాసారపు సంజీవరావు ఇటీవల మృతి చెందడం జరిగింది. సోమవారం దశదిన కర్మ సందర్భంగా ఆయన స్వగృహంలో సింగరేణి క్లరికల్ స్టాఫ్, భూపాలపల్లి ఏరియా అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించిన 1,05,000 నగదును ఆ సంఘం ప్రధాన కార్యదర్శి భోగ రమేష్ ఆధ్వర్యంలో అందజేశారు. అంతకుముందు ఇటీవల మృతి చెందిన సంజీవరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ ఐక్యతను చాటు చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గాలి రాజు, ప్రణయ్, బండి శివ, సంపల్లి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

ప్రజాపక్షం/నల్లబెల్లి: బీటీ రోడ్డు నిర్మాణ పనులను మూడు చెక్కల పల్లె గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవ్ నాయక్ ప్రారంభించారు. సోమవారం మండలంలోని మాన్సింగ్ తండా క్రాస్ రోడ్ నుండి మూడుచెక్కలపల్లి వరకు బిటి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇట్టి బీటీ రోడ్డుకు సి ఆర్ ఆర్ నిధుల నుండి రూ.1.60 లక్షలు మంజూరు అయినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెహ్రూజి, వార్డ్ మెంబర్లు శ్రీను నాయక్, ప్రేమ్ కుమార్, రవీందర్, లక్ష్మణ్, రమేష్ నాయకులు సురేష్, శివారెడ్డి, గోవర్ధన్ రెడ్డి ,నరసింహా చారి, బొజ్జ నాయక్, సతీష్, బక్క, వెంకన్న, మంజీలాల్, శేఖర్, మైనుద్దీన్, యకాంతం, కార్తీక్, బాల నాయక్, మైబు సింగ్, బాలరాజ్ కాంట్రాక్టర్లు రామకృష్ణారెడ్డి, రాము నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ పాలకవర్గంకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పాటు అవసరం

ఎంసిపిఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగొని రవి




ప్రజాపక్షం/గూడూరు :మనువాద కార్పోరేట్ పెట్టుబడి దారి దోపిడీ పాలకవర్గం కు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పాటు అవసరమని ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో కామ్రేడ్ బండెల వీరస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వందేళ్ల కమ్యూనిస్టు ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా జాతీయ రాజకీయ పరిస్థితిల్లో చీలిన అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావడం మనువాద కార్పోరేట్ పెట్టుబడి దారి దొపిడి పాలకవర్గం వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పాటు అవసరమని అన్నారు. 2018 నుండి వేరువేరు కమిటిలుగా పనిచేస్తున్న వాళ్ళందరం ఒక్కటై జనవరి 17 18 తేదీల్లో హైదరాబాదులోని ఓంకార్ భవన జాతీయ నిర్మాణ సమావేశం జరుగుతుందని ఫిబ్రవరి 23 24 తేదీల్లో రాజస్థాన్ జోధ్‌పూర్ లో ఆల్‌ఇండియా యూనిట్ కన్వెన్షన్ జరుగుతుందని అన్నారు.మరో కమ్యూనిస్టు పార్టీ ఆర్ ఎంపిఐ పార్టీతో కమ్యూనిస్టు కో ఆర్డినేషన్ కమిటి ఏర్పడిందని అది తొలిత ప్రజా సంఘాల విలినంలో భాగంగా ఏప్రిల్ 11 13 తేదీల్లో వరంగల్‌లో ఆల్ ఇండియా రైతు మహాసభలు జరుపుతున్నామని ఇలా దేశంలో ఇంకా అనేక కమ్యూనిస్టు పార్టీలతో ఎంసిపిఐయు ఏకీకరణం కోసం కృషి చేస్తున్నాయి. అన్నారు.ఈ వందేళ్ళ కమ్యూనిస్టు ఉత్సవాల పేరు కాకుండా చిత్తశుద్ధితో న్యాయంగా ధర్మంగా కృషి చేయాలని పదవులకు ఆస్తులకు కమ్యూనిస్టు పార్టీలను చీల్చడానికి చీల్చి ఉంచడానికి పని చేస్తున్న తప్పుడు వ్యక్తులను శక్తులను ఒంటరి చేయుటకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న వాళ్లకు వామపక్ష సామాజిక ప్రజాతంత్ర శక్తులు బలోపేతం చేయాడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ జిల్లా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తాం

ప్రజాపక్షం/నల్లబెల్లి: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి గ్రామ శివారులోని మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పనులు రోడ్లు, కరెంట్ పనులు ప్రారంభమైనట్లు నాగరాజు పల్లె గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత రఘున తెలిపారు. జాతరకు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తామని ఆలయ ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ మద్ది మేడారంలో కొలువు దీరిన అమ్మవార్లకు మొక్కిన మొక్కులను తీర్చే తల్లులుగా భక్తులకు నమ్మకం. సమ్మక్క సారలమ్మ వనదేవతలు 1973 లో దురిశెట్టి నర్సయ్య, రఘునమ్మ దంపతుల ఆధ్వర్యంలో లంకె రూపంలో కొలువుదీరినట్లు ఆలయ ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు తెలిపారు. 1976 లో మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను దేవదాయ శాఖ గుర్తించగా నాటి నుండి ప్రభుత్వ నిధులు వస్తున్నట్లు తెలిపారు. నర్సయ్య, రఘునమ్మ అనంతరం తన వారసుడు అగు సమ్మయ్య, సమ్మక్కలతో పాటు ధర్మపురి సువర్ణ, గుండె శ్రీనివాసు, దురుశెట్టి నాగరాజు, హరికృష్ణ లు గత 50 సంవత్సరాల నుండి ఇంటి ఇలవేల్పు దైవంగా కొలుస్తున్నారు. రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరుగు ఈ అమ్మవార్ల జాతర ఎంతో వైభవంగా జరుగుతుంది. మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు చుట్టూ మూడు మండలాల భక్తులు ఎడ్లబండ్లు ,వివిధ వాహనాలతో మూడు రోజుల జాతరకు తండోపతండాలుగా అధిక సంఖ్యలో పాల్గొంటారు. అమ్మవార్లు గద్దెకు వచ్చే సమయంలో భక్తులు అధికంగా ఉండటంతో తొక్కిసలాట జరిగే ప్రమాదం వుంటుంది. సమ్మక్క సారలమ్మ జాతర ఎంతో వైభవంగా జరుగుతుంది.

## యూరియా సబ్సిడి ఎత్తివేసేందుకే స్లాట్ బుకింగ్ విధానం



ప్రజాపక్షం /నల్లబెల్లి : యూరియా పై రైతులకు ఇచ్చే సబ్సిడీ ఎత్తివేసేందుకు స్లాట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ విధానానికి స్వస్తి పలకకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంసిపిఐ[యు] వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ఎంసీపీఐ(యు) మండల ముఖ్య కార్యకర్త సమావేశం దామ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ఈ విధానంతో రైతులు తీవ్రంగా నష్టపోనున్నారని పట్టా ఉన్న భూములకే యూరియా సరఫరా చేస్తామని షరతులు విధించడం సరికాదన్నారు. ఈ విధానంతో వ్యవసాయరంగాన్ని మరింత నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు .గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి రాక పంటల దిగుబడి తగ్గిపోయి యావత్ రైతాంగం తీవ్ర నష్టాలు ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ పరిస్థితుల్లో రైతులకు ఎరువులు , పురుగుమందులు సకాలంలో అందించకుండా ప్రభుత్వాలు రైతులకు షరతులు విధిస్తూ స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం హేయమైన చర్య అన్నారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు ప్రభుత్వాలు పాల్పడితే పతనం తప్పదు అన్నారు .ఈసమావేశంలో ఎంసిపిఐ[యు] రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న , కుసుంబ బాబూరావు , డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ , సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పాల్గొన్నారు .

## గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

ప్రజాపక్షం/గణపురం : ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గణపురం మండలంలోని అప్పయ్య పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ సోమవారం గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామిని, గణపురం సీఐ కర్ణాకర్ రావు, ఎస్ఐ రేఖ అశోక్ లను మర్యాదపూర్వకంగా కలిసి పు ష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అన ంతరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు. కలిసికట్టుగా పనిచేసి అప్పయ్య పల్లి పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. బోలాడ్ల ప్రభాకర్ రెడ్డి, దోమల రాజయ్య, శనిగరపు భద్రయ్య, ఎలకపల్లి రవి పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఇజ్జగిరి రాములు

ప్రజాపక్షం/బచ్చన్నపేట : మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఇజ్జగిరి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నర్సింగరావు, రాజు, నాయకులు బాలకిషన్‌గౌడ్, కమలాకర్, కృష్ణ, శ్రీనివాస్, మల్లయ్య, వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

## జీవాలు వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : జీవాలు వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో నట్టల మందు పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జీవాలను వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. అలాగే వ్యాధులు రాకముందే గుర్తించి చికిత్స చేయాలన్నారు. ఈ అవకాశాన్ని గొర్రెల మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజు, మాజీ సర్పంచ్ పద్మ అశోక్, వార్డు సభ్యులు అంకుస్, ఉష రాజ్ కుమార్, విజయ్, మౌనిక అంబేద్కర్, వాణి నవీన్, ఎల్లస్వామి, అజయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంటికి కన్నెం వేసినా దొంగలు



ప్రజాపక్షం/గూడూరు: వివాహ మహోత్సవం కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్ళిన వారింటికి దొంగలు తాళాలు పగలగొట్టి సొమ్మంతా దోచేశారు.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చంద్రుగూడెం గ్రామానికి చెందిన ఎండి పర్వీన్ భర్త హబీబ్ పాషా 40 సంవత్సరాలు ఆమే హన్మకొండలోని తన బంధువుల వివాహ కార్యక్రమానికి ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం వెళ్లి సోమవారం ఉదయం 10 గంటలకు ఇంటికి చేరుకోగా ఇంటికి వేసిన తాళం కింద పడి ఉండడం ఆతాళం కోయబడి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న మూడు బీరువాలు డ్రెస్సింగ్ టేబిస్సింగ్ లోని వస్తువులు చెల్లా చెదురుగా పడ్డాయి. దీంతో అందులో ఉన్న సుమారు 5 తులాల బంగారం 20 తులాల వెండి కొంత నగదు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఆమే పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేయగా విషయం తెలుసుకున్న ఎస్సై గిరిధర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిదర్ రెడ్డి తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/రేగోడ్ : మండలపరిషత్ కార్యాలయంలోని సోమవారం ఉన్నత అధికారుల ఆదేవాల మేరకు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు మండలంలో 20 చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తారెడ్డి డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి జెడ్పిటిసి యాదగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావ్ అయా గ్రామ సర్పంచ్‌లు చోటు మియా పీరియా నాయక్ సంగారెడ్డి ఉన్నారు.

## మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా రాజు

ప్రజాపక్షం/పాపన్నపేట : తెలంగాణ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తొడుకునూరి రాజు మెదక్ జిల్లాకు చెందిన వ్యక్తి ఎన్నిక కావటం పట్ల పాపన్నపేట, మండలాల అసోసియేషన్ అధ్యక్షులు గజవాడ రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి విటలేశ్వర్ లు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో మెదక్ జిల్లా అధ్యక్షులు రాజు ఎన్నికలలో రాష్ట్ర కార్యదర్శిగా గెలుపొందారు. ఎన్నిక కావడంతో అసోసియేషన్ సభ్యులు ఎన్.సాయిలు, రాజు, ఓంకార్, వీరప్ప, నవీన్, రాజులు హర్షం వ్యక్తం చేశారు.

## సికింద్లాపూర్ ఆలయంలో వేలంపాట

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం సికింద్లాపూర్ శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో సోమవారం దేవస్థానంకు సంబంధించిన వేలంపాటలు నిర్వహించడం జరిగింది. కొబ్బరికాయలు సికింద్లాపూర్ గ్రామానికి చెందిన చంద్రా గౌడ్ రూ. రెండు లక్షల 21 వేలకు దక్కించుకోగా లడ్డు, పులిహోర 2,61,000 లకు సిహెచ్.వెంకటేశ్ గౌడ్ దక్కించుకున్నారు. ఈ వేలంపాటను ఈఓ శశిధర్, సిద్దిపేట శరబేశ్వర దేవాలయ కార్యనిర్వహణ అధికారి రవికుమార్ పర్యవేక్షణలో వేలంపాటలు నిర్వహించారు. సర్పంచ్ అరుణరెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయ చారీ, చంద్రాగౌడ్, సత్తయ్య, నర్సారెడ్డి, నరేశ్, ఏలూరి అశోక్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చుల వివరాలు త్వరగా అందచేయాలి

ఎంపిడిఒ వేద ప్రకాష్ రెడ్డి

ప్రజాపక్షం/అల్లాదుర్గం : అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాలలో ఈనెల 11న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచులు, వార్డు మెంబర్ అభ్యర్థులు అందరూ ఎన్నికల ఖర్చుల వివరాలు మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో త్వరలో అందజేయాలని ఎంపిడిఒ వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు.

## వైకుంఠపురం ఆలయంలో ప్రత్యేక బందోబస్తు

ప్రజాపక్షం/సంగారెడ్డి : వైకుంఠేకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి వైకుంఠ పురం ఆలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరివేక్షించారు. ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్శనలో ఎస్పీ వెంబడి డిఎస్పీ సత్తయ్యగౌడ్, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రామునాయుడు, ట్రాఫిక్, ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కారంలో పురోగతి కనిపించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదు వివరాలు విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్ 56, ఇంజనీరింగ్ 21, రెవెన్యూ 134, హెల్త్ శానిటేషన్ 09, నీటి సరఫరా 07, మొత్తం 106గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిఎఫ్ఓ శంకర్‌లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, బిర్రు శ్రీనివాస్, టిఓ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో పూర్తి సహకారం

ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



ప్రజాపక్షం/గజ్వేల్ : పేద విద్యార్థుల అభ్యున్నతి, గ్రామ అభివృద్ధిలో తన వంతు పూర్తి సహకారం ఉంటుందని వైద్యులు డాక్టర్ పురుషోత్తం పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలం తునికి ఖల్సా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న తాను ఇప్పటికే రోటరీ క్లబ్ ద్వారా వివిధ రకాల సేవలు అందించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా తాను చిన్నతనంలో పడిన కష్టాలు నేటితరం పేద విద్యార్థులు పడకూడదనే లక్ష్యంతో విద్యార్థుల అభ్యున్నతి, సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే పేద విద్యార్థులు అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో తన సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉన్నత పాఠశాలకు బహూకరించినట్లు చెప్పారు. అంతేగాకుండా పేద విద్యార్థులకు 25 సైకిళ్లు అందజేసి దాతృత్వాన్ని చాటుకోగా, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు, పేద విద్యార్థులను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండగళ్ల గణేష్ , ఉపసర్పంచ్ గంగుమల్ల లక్ష్మి కొండల్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గౌడ్, మాజీ సర్పంచ్ జానీ, మాజీ ఉపసర్పంచ్ రామ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు గుడ్ల భరత్ గౌడ్, గుండమైన మహేష్, ముత్తా మహేష్, నాయకులు శ్రీరామ్ నర్సింలు, జెల్ల మల్లేశం, శ్రీరామ్ సంతు, చీర్ల శ్రీహరి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/అల్లాదుర్గం : అల్లాదుర్గం మండలం లో ఆయా గ్రామాల 45 మంది లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి తహసీల్దార్ మల్లయ్య కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సొమ్య సురేష్ గౌడ్, రేణుక సిద్ధు, వీరప్ప, మచ్చేందర్, శంకర్ నాయక్, కవిత, జ్యోతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారమే వైకుంఠ ద్వారం

వైష్ణవ దేవాలయాల్లో భక్తుల కోలాహలం

నేడు ముక్కోటి ఏకాదశి

ప్రజాపక్షం/వెల్దుర్తి : ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున యోగనిద్రలోకి వెళ్లిన శ్రీమహా విష్ణువు, కార్తీకశుద్ధ ఏకాదశి రోజున యోగనిద్ర నుంచి మేల్కొని, శ్రీదేవి భూదేవి సమేతంగా ఈ ఏకాదశి రోజున వైకుంఠానికి తిరిగి వచ్చాడట. అప్పుడు ముక్కోటి దేవతలు ఉత్తరద్వారం చెంత నిలిచి స్వామి దర్శనం చేసుకున్నారని, ఈ కారణంగానే దీనిని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తుంటారని పెద్దలు చెబుతారు. ఈ రోజున స్వామివారిని ఉత్తరద్వారం గుండా దర్శించుకోవడం వలన మోక్షం లభిస్తుందని విశ్వాసం. అందుకే తిరుమలతో సహ అన్ని వైష్ణవ క్షేత్రాలలోనూ భక్తుల సందర్శనకు వీలుగా ఈరోజున తెల్లవారు జాము నుంచే ఉత్తర ద్వారాలు తెరచి ఉంచుతారు. ఏకాదశి అంటే తిథులలో పదకొండవది. ఇది సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువుతో ముడిపడిన తిథి. అందుకే ఏకాదశిని హరితిథి అని, వైకుంఠదినమనీ అంటారు. ఇటువంటి ఏకాదశులు మాసానికి రెండు చొప్పున సంవత్సరానికి ఇరవై నాలుగు వస్తాయి. అధిక మాసం వచ్చిన సంవత్సరంలో ఇరవై ఆరు వస్తాయి. చాంద్రమానం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకూ ఒక అధికమాసం వస్తుంది. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగానూ, ధనుర్మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగానూ మనం పండుగలాగ జరుపుకుంటాం. ఉత్తరాయన ప్రారంభదినం కావడం మూలాన ఇది అత్యంత విశిష్టమైనది. ముక్కోటి అంటే ముప్పది మూడు కోట్ల దేవతలని ఉద్దేశించింది. అప్పటినుంచి మూసి ఉన్న స్వర్గ ద్వారాలు ఈధనుర్మాసారంభం నుంచి తెరుచుకుంటాయని పురాణ వచనం. ఈ ఏకాదశినాడు విష్ణుమూర్తి గరుడ వాహనారూఢుడై ఉత్తరద్వారాన దర్శనమిస్తాడట. ఆ దివ్యసుందర రూపుని దర్శించుకోవడం కోసం దేవతలందరూ ఈ రోజున దివినుంచి భువికి దిగి వస్తారట. అందుకే దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు. అజ్ఞానమనే చీకట్లు తొలగి ముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

## ఎస్‌టియూటిఎస్ మెదక్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/వెల్దుర్తి : స్థానిక వెల్దుర్తి మండల కేంద్రంలో ఎస్‌టియూటిఎస్ నూతన క్యాలెండర్ మరియు డైరీ ని మండల విద్యాధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారణకు ఎస్టీయు నిరంతరం రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియూ మండల బాధ్యులు రాములు, జహీర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు, జిల్లా కార్యదర్శి గోపాల్, మండల బాధ్యులు వసంత్, మధు, మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలకు ఉచిత వైఫై

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన రుద్రారం ఆంజనేయులు గౌడ్ జెడ్‌పిహెచ్‌ఎస్ రాంపూర్ ఉన్నత పాఠశాలకు ఒక సంవత్సరం పాటు ఉచిత వైఫై సౌకర్యం కల్పించడం జరిగింది. అని పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందం ఆంజనేయులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, నరేష్, కుమారస్వామి గ్రామస్తులు రాజు గౌడ్, దుర్గరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/మనోహరాబాద్ : కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెట్ల గౌరారం గ్రామ శివారులో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరణ ప్రకారం మండలంలోని రంగాయపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన శ్రీనివాస్ 45 సం॥ వ్యవసాయ పనితోపాటు తాపీ మేస్త్ర పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు.శ్రీనివాస్ కు భార్య ఇద్దరు పిల్లలు కలరు. గత 6 నెలల క్రితం చిన్న కుమారుడు రమేష్ ప్రేమ వ్యవహారంలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగాయి. అప్పటి నుంచి మనస్థాపానికి గురై శ్రీనివాస్ బాధపడుతూ ఉండేవాడు. 28వ తేదీ ఆదివారం రోజు రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. సోమవారం ఉదయం లేచి చూసేరికి శ్రీనివాస్ ఇంట్లో కనబడలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. వెతికే క్రమంలో గ్రామ శివారులోకి వచ్చేసరికి అడవి ప్రాంతంలో టేపాంతంలో చెట్టుకి శ్రీనివాస్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

## గొల్లపల్లి అంగన్వాడీలో ఘనంగా అన్నప్రాసన అక్షరాభ్యాస



ప్రజాపక్షం/కొండాపూర్ : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గొల్లపల్లి గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్నారుల విద్యా పునాది అంగన్వాడీ కేంద్రాల నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలంటే చిన్న తనంలోనే సరైన పోషణతో పాటు విద్య అవసరమన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చేరిన చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పంచాయతీ కార్యదర్శి లావణ్య, వార్డు సభ్యులు అంగన్వాడీ సిబ్బంది తల్లిదండ్రులు ,గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

ప్రజాపక్షం/ఖిలావరంగల్ : టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కారంలో పురోగతి కనిపించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్ 56, ఇంజనీరింగ్ 21, రెవెన్యూ 134, హెల్త్ శానిటేషన్ 09, నీటి సరఫరా 07, మొత్తం 106గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిఎఫ్ఓ శంకర్‌లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, బిర్రు శ్రీనివాస్, టిఓ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చలికోట్లు పంపిణీ

**కార్పొరేటర్ గందె కల్పన నవీన్**

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 28వ డివిజన్‌లోని పారిశుద్ధ్య కార్మికులకు చలి కోట్లతో పాటు తమ స్వంత ఖర్చులతో మంకీ క్యాప్‌లను సోమవారం స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బల్దియా వారు చలికోట్లను మేము మంకీ క్యాపులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్, జవాన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**-కమీషనర్ ప్రదీప్‌కుమార్**

ప్రజాపక్షం/రాంచంద్రాపురం : జిహెచ్ఎంసి అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అమీన్‌పూర్‌లోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం నాడు అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ డి.ప్రదీప్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. అంటు వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



### పేట పద్మశాలి పట్టణ సేవ సంఘం ఆధ్వర్యంలో...

# మహిళలచే క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/సదాశివపేట : సదాశివపేట పద్మశాలి పట్టణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను పట్టణ పద్మశాలి మహిళలు ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు గండమల్లి రాజు హాజరై మాట్లాడుతూ సదాశివపేటలో భవన నిర్మాణం చేపట్టండి మా వంతు సహకారం అందిస్తాము, మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలు పోటీచేయాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన మునిపల్లి విశ్వనాథం, ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేశారు. పద్మశాలీలకు నేను అభివృద్ధి చేస్తాను, భవన నిర్మాణం చేస్తాను అని చెప్పి ఇప్పటి వరకు పద్మశాలి పెద్దలను పిలిచి ఇప్పటి వరకు సమావేశం నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్యతతో పద్మశాలి మన ఎమ్మెల్యే అని ఓటు వేస్తే పద్మశాలీలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. మార్కండేయ భవనము ఈ మధ్యలో కొంతమంది అందరిదీ అని చెప్పి పేపర్ ప్రకటనలు ఇచ్చి పద్మశాలీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పద్మశాలిలపై చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా అన్ని దైవాల కమిటీ సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి సదాశివపేట పట్టణ భవనంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ దేవా కమిటీ కార్యదర్శులు సభ్యులు హాజరయ్యారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



ప్రజాపక్షం/రాయపర్తి : రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు బద్దం రంగారెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించగా సోమవారం ఆయన దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డిలు పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, నంగునూరి అశోక్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, కుందూరు రత్నాకర్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, కుందూరు విక్రమ్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, కుందూరు విక్రమ్‌రెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి, గుగులోత్ యాకూబ్, లకావత్ భాస్కర్, కందికట్ల యాకయ్య, రామారావు, పిరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల కట్టడి చర్యలపై సమావేశం

ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ మేజర్ గ్రామ పంచాయతీలో కోతుల నివారణ ప్రధాన లక్ష్యంగా సోమవారం గ్రామంలో సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామస్తులతో కూడిన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోతులను గ్రామం నుండి తరలించడం కోసం గ్రామస్తులు మాజీ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన సూచనలను విధివిధానాలను తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి తొలగించడం కోసం అందరం ఐక్యమత్యంగా ముందుకు సాగి గ్రామస్తుల విజయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రధాన సమస్య అయినటువంటి కోతుల నుండి విముక్తి కోసం ప్రతి ఒక్కరూ తనకు నచ్చిన విరాళాన్ని ప్రకటించాలని కోరారు. గ్రామంలో కోతుల నుండి విముక్తి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా డెంకల వెంకటేశ్వర్లు, గ్రామస్తులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామస్తులుపాల్గొన్నారు.

# ప్రజావాణికి విశేష స్పందన



ప్రజాపక్షం/రాయపర్తి : రాయపర్తి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయబడిన ప్రజావాణి కార్యక్రమానికి రాయపర్తి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడమే ప్రత్యేక ఎజెండా అని గ్రామ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు పత్రాలను తీసుకొని వాటిని పరిశీలించి వాటిని అతి త్వరలో పరిష్కరిస్తామని ఇంకా ఎలాంటి సమస్యలున్నా పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని పై అధికారులతో మాట్లాడి త్వరగా సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బిల్ కలెక్టర్లు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వ పథకాలకు విశేష స్పందన

**ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి**

**కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్ రెడ్డి**



ప్రజాపక్షం/రాయపర్తి : రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మహబూబ్‌నగర్ అధ్యక్షుడు పెండ్లి మొగిలి, బంధన్‌పల్లి అధ్యక్షుడు బాసాటి కిషన్, కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్యల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపైన ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అందుకు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలిచాయని అన్నారు. సర్పంచ్ ఎన్నికలపై ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ సోషల్ మీడియా బూటకపు ప్రచారాలు మానుకోవాలని, పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మూడవ స్థానంలో నిలిచిందన్న విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, పాలకుర్తి సోమనాథ, ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, ఆకుల సురేందర్ రావు, భూక్య సమ్మయ్య, నంగునూరి అశోక్, కుందూరు రత్నాకర్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మచ్చ నిలయ, ఎండి నయిమ్, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లకావత్ భాస్కర్, పెండ్లి మహేందర్ రెడ్డి, చెన్నబోయిన రవి, దేదావత్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట కాంగ్రెస్ సేవాదళ అధ్యక్షుడిగా పూజారి శ్రీనివాస్ గౌడ్

ప్రజాపక్షం/నెక్కొండ : వరంగల్ జిల్లా నెక్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ అధ్యక్షుడిగా పూజారి శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ సంస్థను మరింత బలోపేతం చేస్తూ పార్టీ అధ్యక్షుల ఆశయాలకు అనుగుణంగా అంకితభావంతో సేవలు అందించాలని పూజారి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆకాంక్షించారు. ఈ నియామకానికి సంబంధించి జిల్లా కాంగ్రెస్ సేవాదళ నేతలు, పార్టీ శ్రేణులు పూజారి శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని పెరికేడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల మల్లయ్య సతీమణి నిమ్మల ఐలమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని సందర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

**జి.కలెక్టర్ పి.ప్రావీణ్య, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి**

ప్రజాపక్షం/సంగారెడ్డి : రూ.40లక్షల వ్యయంతో నాలుగు పారిశుద్ధ్య వాహనాలను జి.కలెక్టర్ పి.ప్రావీణ్యతోకలిసి, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా ,ఆరోగ్యంగా ఉంచడంలో పారిశుద్ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారి పని మరింత సులభంగా ,వేగంగా సాగేందుకు ఆధునిక వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ వాహనాల ద్వారా చెత్త సేకరణ తరలింపు పనులు మరింత సమర్థవంతంగా జరుగుతాయన్నారు. అదే విధంగా సంగారెడ్డి మున్సిపాలిటిలో పని చేస్తున్న 400 పైచిలుకు మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఒక్కోక్కరికి రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తు ఆ బీమా పాలసీలకు సంబందించిన ప్రొసిడింగ్స్ కాపీలను టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి సంబంధిత సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ,మున్సిపల్ అధికారులు,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.